# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 25 ఆగష్టు 2023 — 8 పేజీలు


## ఈ నెల 26న దశాబ్దివనం లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**

2 లో..

**నస్పూర్, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 1కోటి మొక్కల దశాబ్ది వనం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల...

## గ్రామీణులకు వరం నవోదయ విద్యాలయం

**నేటితో ముగియనున్న దరఖాస్తుల గడవు**

వివరాలు 2 లో..




- 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం
- ఈనెల 26, 27వ తేదీల్లో ఆన్‌లైన్‌లో తప్పుల సవరణకు అవకాశం
- వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన ప్రవేశ పరీక్ష

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయి జవహర్ నవోదయ విద్యాలయాలు. జవహన్ నవోదయ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి ప్రకటన విడుదల కాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల మొటగా ఈనెల 10 వరకు గడువు ఉండగా దీనిని ఈనెల 17వ తేదీ వరకు పెంచగా మరోసారి 25వ తేది వరకు పెంచారు. ఇపట్పి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తప్పులు సవరించుకునేం దుకు ఈనెల 26,27వ తేదీ లలో రెండు రో జుల పాటు...






2లో...

## గెలుపు గుర్రాలపై దృష్టి సారించిన కాంగ్రెస్

- ▸▸ టిక్కెట్లు ఖరారు చేయనున్న ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ
- ▸▸ నేడు దరఖాస్తుల స్వీకరణ తుది గడువు
- ▸▸ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా మారిన ఎన్నికలు



2లో...

**మంచిర్యాల ప్రతినిధి ప్రభాతవార్త,**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బిఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించి ముందు వరుసలో ఉండగా కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీల అభ్యర్థులు టిక్కెట్లు ఇచ్చే విషయమై పరిశీలిస్తున్నాయి. జాతీయ పార్టీ, రాష్ట్ర ంలో బిఆర్ఎస్‌కు ప్రధాన ప్రతిపక్షమైన కాం గ్రెస్ అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించింది. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇవ్వాలని పరిశీలిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తరువాత రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. ఈసారైనా అధికారం హస్తగతం చేసుకోవాలనే దృఢసంకల్పంతో గట్టి అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం నిమగ్నమైంది. ఈ నేపథ్యంలోనే ఆశావహుల నుండి ఆయా నియోజకవర్గాల వారీగా ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 18న హైద్రాబాద్ గాంధీభవన్‌లో ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. నేటితో ధరఖాస్తుల గడువు ముగియనుంది. ఆ తరువాత వచ్చిన ధరఖాస్తులను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పరిశీలించి అభ్యర్థులను ఖరారు చేయనుంది. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని ఒకటికి రెండుసార్లు ఆలోచించి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ కసరత్తు చేస్తుంది. గత దశాబ్ద కాలంగా ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల తరపున పోరాడుతుంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ఆందోళనలు చేపడుతూ ప్రజల్లో ఉంటుంది. ఈ సారైనా ప్రజలు ఆదరించి ఆశీర్వదించి పట్టం కడతారని కాంగ్రెస్ నాయకులు కంటున్న కలలు ఎంత మేరకు నెరవేరుతాయో పనిచేస్తూ పోతూ ప్రజల తీర్పుకై ఎదురు చూడక తప్పదు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అంటున్న కాంగ్రెస్ చేసే మూడవ ప్రయత్నమైనా ముడిపడుతుందా, అధికారం చేజిక్కించుకుంటుందా అనేది కాంగ్రెస్ నాయకుల ఐక్యతా రాగం, ప్రజా తీర్పుపై ఆధారపడి ఉంది.

## మన ఊరు-మనబడి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



2లో...

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, విద్యాశాఖ అధికారులతో మన ఊరు మన బడి అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద జిల్లాలో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అదనపు తరగతి గదులు, వంటశాల, భోజన శాల, ప్రహారిగోడ, మూత్రశాలలు, శౌచాలయాలతో పాటు ప్రతీ తరగతి గదిలో గ్రేన్ చాక్ బోర్డు, బోంచీల ఏర్పాటు ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద కేటాయించబడిన పనులు...

# గెలుపు గుర్రాలపై దృష్టిసారించిన కాంగ్రెస్

మంచిర్యాల ప్రతినిధి ప్రభాతవార్త,

**మొదటి పేజి తరువాయి :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బిఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థులను ప్రకటించి ముందు వరుసలో ఉండగా కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీల అభ్యర్థులు టిక్కెట్లు ఇచ్చే విషయమై పరిశీలి స్తున్నాయి. జాతీయ పార్టీ, రాష్ట్ర ంలో బిఆర్ఎస్‌కు ప్రధాన ప్రతిపక్షమైన కాం గ్రెస్ అభ్యర్థుల ఎంపికపై దృష్టిసారించింది. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇవ్వాలని పరిశీలిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తరువాత రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. ఈసారైనా అధికారం హస్తగతం చేసుకోవాలనే దృఢసంకల్పంతో గట్టి అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం నిమగ్నమైంది. ఈ నేపథ్యంలోనే ఆశావహుల నుండి ఆయా నియోజకవర్గాల వారీగా ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 18న హైద్రాబాద్ గాంధీభవన్‌లో ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. నేటితో ధరఖాస్తుల గడువు ముగియనుంది. ఆ తరువాత వచ్చిన ధరఖాస్తులను ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్



కమిటీ పరిశీలించి అభ్యర్థులను ఖరారు చేయనుంది. అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని ఒకటికి రెండుసార్లు ఆలోచించి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ కసరత్తు చేస్తుంది. గత దశాబ్ద కాలంగా ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల తరపున పోరాడుతుంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ఆందోళనలు చేపడుతూ ప్రజల్లో ఉంటుంది. ఈ సారైనా ప్రజలు ఆదరించి ఆశీర్వదించి పట్టం కడతారని కాంగ్రెస్ నాయకులు కంటున్న కలలు ఎంత మేరకు నెరవేరుతాయో పనిచేస్తూ పోతూ ప్రజల తీర్పుకై ఎదురు చూడక తప్పదు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అంటున్న కాంగ్రెస్ చేసే మూడవ ప్రయత్నమైనా ముడి పడుతుందా, అధికారం చేజిక్కించు కుంటుందా అనేది కాంగ్రెస్ నాయకుల ఐక్యతా రాగం, ప్రజా తీర్పుపై ఆధారపడి ఉంది. జరగబోయే ఎన్నికలను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమాయాత్త మవుతుంది. ఎన్నికలు కాంగ్రెస్‌కు సవాలుగా మారాయి. తెలంగాణ రాష్ట్రం ఇచ్చి అధికారంలోకి రాకపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తుంది. ఈ నేపథ్యంలోనే టిక్కెట్లు ఆశించే ఆశావహుల నుండి ధరఖాస్తులు స్వీకరించి గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కట్టబెట్టేందుకు కసరత్తు ప్రారంభించారు. సెప్టెంబర్ మొదటి వారంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారు చేయనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో నెలకొన్న అవినీతిని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల టిక్కెట్లు ఖరారు కాగానే ప్రచార హోరు ఉపందు కోనుంది. ఈ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి అధి కారాన్ని హస్తగతం చేసుకోవాలనే ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు ఫలించనున్నాయో వేచి చూడాలి. రాష్ట్రంలో నిశబ్ద విప్లవం కొనసాగుతుందని ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఉన్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.

# గ్రామీణులకు వరం, నవోదయ విద్యాలయం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయి జవహర్ నవోదయ విద్యాలయాలు. జవహన్ నవోదయ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి ప్రకటన విడుదల కాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల మొటగా ఈనెల 10 వరకు గడువు ఉండగా దీనిని ఈనెల 17వ తేదీ వరకు పెంచగా మరోసారి 25వ తేది వరకు పెంచారు. ఇపట్పి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తప్పులు సవరించుకునేందుకు ఈనెల 26,27వ తేదీలలో రెండు రోజుల పాటు అవకాశం కల్పించారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు జవహన్ నవోదయ విద్యాలయంలో సీటు రావాలని కలలు కంటారు. 100 మార్కులకు గాను 90 మార్కులకు పైగా సాధిస్తేనే సీటు దొరికే అవకాశం ఉంది. ఈ విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ఈ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష వచ్చే ఏడాది జనవరి 20న నిర్వహిచనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి కాగజ్‌నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో మొత్తం 80 సీట్లు కేటాయించారు.

**ప్రవేశానికి అర్హతలు..**

ప్రభుత్వ పాఠశాలలు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతిలో విద్యనభ్యసిస్తూ ఉండాలి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల వాసులు అయి ఉండాలి. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న బాల బాలికలు 01-05-2012 నుంచి 31-07-2014 మధ్య జన్మించి ఉండాలి. ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలను తెలుకోవచ్చు. పూర్తి వివరాలు చదివిన తరువాతే వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు ఆన్‌లైన్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.నవోదయ.జీఓవి.ఇన్ సమర్పించాలి. ఆన్‌లైన్ దరఖాస్త చేసుకోవడానికి ఈనెల 17వ తేదీ వరకు గడువు ఉంది. 6వ తరగతిలో మొత్తం 80 సీట్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో వచ్చే ఏడాది జనవరి 20 తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఒకేసారి ప్రవేశం పొందిన విద్యార్థులు ఇంటర్ వరకు విద్యాభ్యాసం చేయొచ్చు.

**వచ్చే ఏడాది జనవరి 20న ప్రవేశ పరీక్ష...**

కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో జనవరి 20న ప్రవేశ పరీక్ష (జేఎన్‌వీఎస్‌టి పరీక్ష) జరుగుతుంది. ఆసక్తి కలిగిన వారు ఈనెల 25వరకు ఆన్‌లైన్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష వచ్చే ఏడాది 20న నిర్వహిస్తారు. ఈనెల 25వ తేది (శుక్రవారం) వరకు ఆన్‌లైన్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. నవోదయ.జీఓవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత పరీక్షలో ప్రతిభ ఆధారంగా నవోదయలో ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తారు. మొత్తం 80 సీట్లలో గ్రామీణ విద్యార్థులకు 75శాతం , 25 శాతం పట్టణ ప్రాంత విద్యార్థులతో భర్తీ చేస్తారు. మొత్తం సీట్లలో బాలికలకు 33శాతం సీట్లు రిజర్వ్ చేస్తారు.

**సద్వినియోగం చేసుకోవాలి : చక్రపాణి, ప్రిన్సిపల్, కాగజ్‌నగర్ జవహర్‌నవోదయ విద్యాలయం**

2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 25వ తేదీ వరకు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 26,27వ తేదీలలో తప్పుల సవరించుకోవాలి. విద్యార్థులకు కష్టపడితే జవహర్ నవోదయలో సీటు సాధించవచ్చు. ఇందులో సీటు వస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది. ప్రవేశ పరీక్ష ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో పారదర్శకంగా నిర్వహిస్తాం. విలువతో కూడిన విద్య నందించడమే లక్ష్యం. వారి ప్రతిభా పాటవాలకు

# మన ఊరు-మనబడి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, విద్యాశాఖ అధికారులతో మన ఊరు మన బడి అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద జిల్లాలో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అదనపు తరగతి గదులు, వంటశాల, భోజన శాల, ప్రహరీగోడ, మూత్రశాలలు, శౌచాలయాలతో పాటు ప్రతీ తరగతి గదిలో గ్రేన్ చాక్ బోర్డు, బోంచీల ఏర్పాటు ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద కేటాయించబడిన పనులు త్వరగా పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా మరమ్మతులు పనులు ఉన్నట్లయితే త్వరగా పూర్తి చేయాలని, విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రతీ పాఠశాలలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న దశాబ్ది వనం
# లక్ష్యాన్ని పూర్తి చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 1కోటి మొక్కల దశాబ్ది వనం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, దశాబ్ది వనంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి మొక్కలు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని, ఈ క్రమంలో జిల్లాకు కేటాయించిన 3లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని ఈ నెల 26న పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల కొరకు చేపట్టిన భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కుటుంబం కలెక్షన్ల కంపెనీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ పట్టణంలోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, తక్కల రమణరెడ్డి, సత్యం చంద్రకాంత్‌లు గురువారం రోజు విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లా డారు. మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి బీజేపీ నాయకుల పట్ల



చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. పూర్తి అవినీతితో కూరుకుపోయిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తాను నిర్వహిస్తున్న మంత్రిత్వశాఖ పట్ల సరైన అవగాహన లేకపోవడం హస్యాస్పదంగా ఉందన్నారు. దిలావర్‌పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు జారీ చేసినప్పటికీ ఆ ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు అనడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ ప్రక్రియ పూర్తిగా మంత్రి కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు. మంత్రి ఎన్ని ముడుపులు తీసుకుని ఈ ఫ్యాక్టరీకి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఇచ్చారో మీరు మాట్లాడిన పూర్తి కాల్‌డేటా బయటపెట్టమంటారా లేక బేషరతుగా క్షమాపణ చెప్తారా అని మంత్రికి సవాల్ విసిరారు. ఫ్యాక్టరీకి సంబంధించిన యాజమాన్యం స్థానికంగా ఉండే రైతుల వద్ద భూములను కొనుగోలు చేస్తే దానిలో బీజేపీ నాయకుల హస్తం ఉందని మంత్రి అనడం హస్యాస్పదం అని రైతులు ఆభూములు అమ్మేటప్పుడు కొన్నవారు ఆ భూమిలో ఏం చేస్తారని ఎవరు అడిగారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఫ్యాక్టరీకి ఏ సంబంధం లేదన్న మంత్రికి తమ ప్రభుత్వం జారీచేసిన అనుమతులు ఎందుకు కనబడలేదో తెలపాలని అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి కావాల్సిన మొరం కోసం ఇరిగేషన్ అధికారులు కూడా పూర్తిస్థాయిలో అనుమతులు ఇచ్చింది. గతంలో షుగర్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అసైన్డ్ భూములు రైతుల వద్ద తక్కువ ధరకు సేకరించి భూములిచ్చిన రైతుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తామని వారిని మోసంచేశారన్నారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ప్రభుత్వాలు పరిశ్రమలుగాని, ఫ్యాక్టరీల నిర్మాణం కోసం సేకరించిన భూమిలో ఆ భూమి నిర్మాణం చేపట్టకపోతే సేకరించిన భూములను తిరిగి ఆ రైతులకు ఇవ్వాలని పేర్కొంది. భారతీయ జనతాపార్టీ బలపడడంతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఇలా బీజేపీ నాయకులపై అసత్య ఆరోపణలు పూనుకున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు మంత్రికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యంరెడ్డి, తక్కల రమణరెడ్డి, వీరేష్, హరీష్‌రెడ్డి, సాగర్, సరికెల గంగన్న, నర్సా రెడ్డి, నారాయణగౌడ్, సంతోష్, తదితరులు ఉన్నారు.

# రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

## - వెడ్మాబొజ్జు పటేల్

ఖానాపూర్, ప్రభాతవార్త :

దస్తురాబాద్ మండలంలోని గోండుగూడ, మున్యా, గొడిసిర్యాల, పలు గ్రామాలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాజరాజేశ్వర దేవస్థానం గొడిసిర్యాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలు గుర్తుచేస్తూ రాబోయే ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వరంగల్, హైదరాబాద్, డిక్లరేషన్ కరపత్రాలను



అందజేసి ప్రతీ ఒక్క రైతులకు రైతు డిక్లరేషన్ గురించి వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రుణమాఫీ, రైతులకు, కైలు రైతులకు రైతుబంధు, 4 వేలు పెన్షన్, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుర్గం మల్లేష్, పుల్య నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్, కిషన్‌సెల్ మండల అధనయక్షులు ముత్య రమేష్, అర్గుల నాగన్న, దుర్గం రవీంధర్, జడి ప్రవీణ్, శంకర్, లింగం యూత్ అధ్యక్షులు సుభాష్, ప్రేమ్ సాగర్, శివకుమార్, సన్ని, ఉట్నూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయూమ్, మాజీ మండల అధ్యక్షులు దూట రాజేశ్వర్, ఉట్నూర్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ జైవంత్ రావు, ఉట్నూర్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ మొబిన్, ఆత్రం రాహుల్, సర్పంచ్, మాజీ సర్పంచ్ భీమన్న, ఆర్బాజ్, తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

## - కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు

పెంబి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల దివ్యాంగుల పెన్షన్ రూ. 4016 కు పెంచగా పెంబి మండలం లోని దివ్యాం గులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మండల కేంద్రంలోని తపాలశాఖ కార్యాలయం వద్ద పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల మండల అధ్యక్షులు జోగు రమేష్, ఉపాధ్యక్షులు వినోద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేంధర్ రెడ్డి, కో ఆప్షన్ మతిన్, బీపీఎం నారపాక రాజన్న, గుమ్మెన ఏబీపీఎం చెవులమద్ది అశోక్, చిన్న సరిత, పాల్గొన్నారు.

# ఈ నెల 26న 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -ఎన్నికల ఓటరు నమోదు అధికారి బి.రాములు

నస్పూర్, ప్రభాతవార్త

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 26న ఉదయం 6గం॥లకు జిల్లాలోని 004 మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదంతో నిర్వహించనున్న 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్నికల ఓటరు నమోదు అధికారి బి.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. సామాన్యుడు తన ఓటు హక్కుతో దేశాన్ని పాలించే నాయకత్వాన్ని మార్చవచ్చుని, సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకొని దేశ అభివృద్దిలో పాలు పంచుకోవడం ఓటు పాత్ర ఎంతో ముఖ్యమైందని తెలిపారు. 18సం॥లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 2కె రన్ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు స్వచ్ఛంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఖానాపూర్‌లో చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ

ఖానాపూర్, ప్రభాతవార్త : తదల



చంద్రయాన్-3 మిషన్ బుధారం రోజున అఖండ విజయం సాధించిన సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని ట్రస్మా ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల విద్యార్థులు జాతీ జెండాలతో ర్యాలీ నిర్వహించి విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఖానాపూర్ పట్టణ ఎస్సై శంకర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. చంద్రుడి దక్షిణ తలంపై తొలి అడుగు వేసిన కీర్తిని కైవసం చేసుకున్న భారతదేశ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) కు విద్యార్థులు అభినందనలు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ చంద్రుడిపై వాతావరణాన్ని అంచనా వేయడానికి ఖనిజ నిక్షేపాల అన్వేషణ చేసేల ప్రపంచానికి ఒక దిక్సూచిగా విశ్వవిజేతగా చంద్రయాన్ 3 నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల మల్లేష్, పడాల ప్రభాకర్, విద్యాలత, మనోహర స్వామి, సంకేత్ మదిరె శ్రీనివాస్, ప్రవీణ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు క్రమం తప్పకుండా థెరపీ అందించాలి

నిర్మల్, ప్రభాతవార్త :



జిల్లా విద్యాశాఖ డా.ఎ.రవీంధర్‌రెడ్డి ఆదేశాల మేరకు భైంసా, బాసరలోని భవిత కేంద్రాలను జిల్లా విలీన విద్యా సమన్వయకర్త ఎన్.ప్రవీణ్ కుమార్, ఆలింకో సభ్యులతో కలిసి సందర్శించడం జరిగింది. మొదటగా బాసరలోని బాసర ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం ఆవరణలో గల నూతనంగా ప్రారంభించబడ్డ విలీన విద్యావనరుల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ కేంద్రంలో ఇద్దరు ఐఈఆర్పిలు పనిచేస్తున్నారు. 9 మంది విద్యార్థులు హాజరైనారు. ఈసందర్భంగా విద్యార్థులకు నేర్పుతున్న అంశాలను విద్యార్థులను అడిగి పరిశీలించడం జరిగింది. విద్యార్థుల అభ్యసనకు ప్రత్యేక విలీన విద్యా ప్రణాళిక అమలు పర్చాలని సూచించారు. ఆలింకో సిబ్బంది సహాయ ఉపకరణాల వినియోగం గురించి వివరించి విద్యార్థులను పరిశీలించి, విద్యార్థులకు అవసరమయ్యే ఉపకరణాలను అదనంగా నిర్ధారించడం జరిగింది. ఆ తర్వాత భైంసాలోని భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న థెరపీ సౌకర్యాలను మండల విద్యాధికారి సుభాష్‌గారితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లతీఫ్, ఉపాధ్యాయులు గంగాదర్, ఆలింకో సభ్యులు జోనాథన్, శుభంకర్, ప్రకాష్, ఐఈఆర్‌పిలు రాములు, ముజమ్మిల్, నరేష్, సునీల్‌లు పాల్గొన్నారు.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని గురువారం ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి దర్శించుకున్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల జాబితాలో తన పేరు ఖరారు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అధికారులు ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల మళ్లీ ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం వచ్చిందని అన్నారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బాసర మండల బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు టికెట్ ఖరారు కావడంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేను సన్మానించి మిఠాయిలు తినిపించారు.

## నిర్మల్ వార్త

# కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలి

కడెం, ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసేది కాంగ్రెస్ పార్టీనేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పాత కొండుకూర్ గ్రామంలో పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఉద్యమాలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఖానాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

కుభీర్, ప్రభాతవార్త :




ప్రత్యేక ఓటరు నమోదుపై అవగాహన సదస్సును గురువారం రోజు ఉదయం 11 గంటలకు తహసిల్దార్ ముంజం సోము మండల బీఎల్‌వోలకు నిర్వహించారు. నేడు, రేపు అలాగే ఇచ్చేనెల 2,3 తేదిలలో ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ జరుగుతుందని, కావున బీఎల్‌వోలు అందరూ వారివారి పోలింగ్ కేంద్రాలలో ఆ రోజు అందుబాటులో ఉండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించాలని, ప్రజలకు, నాయకులకు ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండల ప్రజలు, నాయకులు అందరూ వారి వారి పోలింగ్‌కేంద్రాల నందు ప్రచురించబడిన ఓటరు జాబితా యందు పేర్లను సరిచూసుకోవాలని, తప్పులు ఉన్నచో వెంటనే అక్కడే ఉన్న బీఎల్‌వోలకు దరఖాస్తుచేసుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పద్మావతి, మండల గిర్వార్ తెలంగా విజయ్, నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం దరఖాస్తులపై సర్వే

పెంబి, ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులపై సర్వే చేపట్టి నట్లు పెంబి ఎంపివో రత్నాకర్ అన్నారు. మండలం లోని మారు మూల గ్రామా లైన గుమ్మెన, ఎంగ్లా పూర్‌లో పర్యటించి పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తిస్తామని తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ వసంత్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయండి

**-పద్మశాలీలు రాజకీయంగా ఎదిగినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయి**

**-జనాభా ప్రాతిపదికన పద్మశాలీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలి**

**-మంచిర్యాల మార్కండేయ ఆలయంలో గోడ ప్రతుల ఆవిష్కరణ**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత ఎదగాలని, కలిసికట్టుగా మెరుగైన సమాజం కోసం ఉద్యమించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గాదాసు బాపు, రాజకీయ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సంయుక్తంగా సెప్టెంబర్ 3వ తేదీన సరూర్ నగర్ స్టేడియం, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న పద్మశాలి రాజకీయ శంఖారావం పోస్టర్లను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదిగినప్పుడే వారి సమస్యలు పరిష్కారమవు తాయని అన్నారు. రాష్ట్రంలో 50లక్షల పైచిలుకు పద్మశాలీలు ఉన్నారని కానీ వారంతా అన్ని రకాలుగా అణచివేతకు గురవుతున్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పద్మశాలీలు రాజకీయంగా అణచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశాలీల ఆత్మగౌరవం కాపాడుకోవడానికి అందరు చైతన్యవంతులై కదం తొక్కాల్సిన అవసరం ఉందన్నారు. మన ఓటు మన సీటు, మన వాటా ప్రకారం పద్మశాలీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని వివిధ పార్టీలకు అల్టిమేటం జారీ చేయనున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సూచించారు. పద్మశాలి సమాజం కోసం ఉద్యమించిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పద్మశాలీలకు, చేనేత కార్మికులకు ప్రభుత్వం తరుపున రావాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు. చేనేత రంగానికి ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలనే డిమాండ్‌ని పొందుపరచనున్నట్లు తెలిపారు. పద్మశాలీలు కుటుంబానికి ఒక్కరి చొప్పున సభకు హాజరై వాజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు గడ్డం సుధాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేవసాని నాగరాజు, చిలువేరు సదానందం, రాష్ట్ర కారయవర్గ సభ్యులు బూర సారంగపాణి, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు రాంసత్తయ్య, నల్ల దేవేందర్, అయిడపు రాజబాబు, దుస్స తిరుపతి, గూడెల్లి రాజేందర్, అంకూస్, నడిమెట్ల రాజన్న, చింద శంకరయ్య, చెట్టిపెల్లి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై దాడి చేసిన వ్యక్తికి జైలు శిక్ష

మందమర్రి, ప్రభాతవార్త

ఊరు రామకృష్ణాపూర్‌కు చెందిన రావల్లి నరేష్, తండ్రి సత్యనారాయణ, వయస్సు 24సం॥లు అను యువకుడు 17.08.2017 రోజున బొందుగుల కళావతి అనే మహిళను నేరస్థుడు కులం పేరుతో దూషిస్తూ అసభ్య పదజాలంతో తిట్టడం జరిగిందని అడ్డువచ్చిన బాధితురాలు తమ్ముడిని తీవ్రంగా కొట్టి అతని ద్విచక్రవాహనాన్ని ధ్వంసం చేయడం జరిగిందని అదేవిధంగా అతని మీద పెట్రోల్ పోసి తగలబెడగానని బెదిరించడం జరిగిందని గొడవ జరుగుతున్న సమయంలో నేరస్థుడు నరేష్‌కు అడ్డువెళ్లిన కళావతి చీరను లాగడం కూడా జరిగిందని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరేష్ అతని తల్లి పైన కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన అప్పటి ఎసిపి చెన్నయ్య విచారణ చేయగా తదనంతరం ఇంచార్జీ ఎసిపి గౌస్ బాబా పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేయడం జరిగిందని. ఈ కేసు 2వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కోర్టు ఆదిలాబాద్‌లో కేసు విచారణ జరిగింది. శివరామ్‌ప్రసాద్ జడ్జి ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్థుడు నేరం చేసినట్లు రుజువు కావడం వలన అతనికి 2 సంవత్సరాల 6నెలల సాధారణ జైలు శిక్షతో పాటు 3500 రూపాయల జరిమానా విధించారు. అతని తల్లి రావెల్లి విజయపై నేరం రుజువు కాకపోవటంతో ఆమెపై కేసు కొట్టి వేయటం జరిగింది. నేరస్థునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్,ఐపీఎస్, సదయ్య ఏసిపి బెల్లంపల్లి, పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన పి.చంద్రకుమార్ ఎస్ఐ, మందమర్రి, సీఐ మహేందర్ రెడ్డి, సిడిఓఎస్ మధుసూదన్ , పిసి.3033, లైసన్ ఆఫీసర్ రాఘవేంద్ర ఏఎస్ఐలకు అభినందనలు తెలిపారు.

# సమయపాలన పాటించని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిసిహెచ్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంచిర్యాల అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు రూములు కేటాయించకపోవడంతో ఒకేచోట వైద్యం అందిస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని, పిల్లల డాక్టర్‌కు ఒక గదిని జనరల్ సర్జన్‌కు మరొక గదిని కేటాయించాలని, డెంటల్‌కు సంబంధించి ఎటువంటి సరైన వైద్య పరికరాలు లేవని డాక్టర్లు సమయ పాలన పాటించక పోవడం వలన వైద్యం కోసం వచ్చిన రోగులు వెనుదిరిగి పోతున్నారని, ఇబ్బందులు పడుతు న్నారని, ప్రైవేట్ అంబులెన్స్ ఆసుపత్రి సిబ్బంది దితో కుమ్మక్కై ఆసుపత్రి లోపలే ఉంచు తున్నారని, మత్తు డాక్టర్ లేకపోవడం, సిబ్బంది కొరత పేషెంట్లు కూర్చో వడానికి బెంచీలు కూడా లేని పరిస్థితి, ట్రైనీ విద్యార్థులతో మెడిసిన్ ఇప్పించడంతో వారు పిల్లలకు, పెద్దలకు తేడా లేకుండా ఒకే రకమైన మెడిసిన్ ఇస్తున్నారని, అడ్మిట్ అయినా మగ, ఆడ రోగులకు ఒకే వార్డులో ఉంచి వైద్యం అందించడం వలన మహిళా పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఏఐవైఎఫ్, ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో



పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని అన్నారు.

## బిఎస్‌పి పార్టీ పట్టణ అధ్యక్షుని నియామకం

మందమర్రి, ప్రభాతవార్త



బిఎస్‌పి పార్టీ కార్యాలయంలో చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తుంగ పిండి రమేష్ మందమర్రి పట్టణ అధ్యక్షునిగా బిసి.బి సామాజిక వర్గానికి చెందిన చిలువేరి రవీందర్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తుంగపిండి రమేష్ మాట్లాడుతూ రానున్న రోజులలో బిఎస్పీ పార్టీని బలోపేతం చేసి చెన్నూర్ గడ్డ పైన నీలి జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులిపాక శ్రీనివాస్, చొప్పదండి అశోక్, కన్నూరి కృష్ణ, జి.వెంకటేశ్వర్లు, చిలకల శ్రీకాంత్, ఆరె వరుణ్, నూనె రవితేజ, ప్రవీణ్ కుమార్, రాహుల్, భరత్ రాజా, అల్వాల అనిల్, సన్నత్, సిద్దార్థ్, సాయి, అరవింద్, వాసు ఆశాలు, శ్రీనివాస్, మొదలైన వారు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ఉన్నత అధికారిని సన్మానించిన మందమర్రి ఏరియా జీయం

మందమర్రి, ప్రభాతవార్త



జీయం కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 01.08.23 నుండి నూతన జనరల్ మేనేజర్ సి.హెచ్.పి ఈ.అండ్.ఎం కార్పొరేట్‌గా బాధ్యతలు స్వీకరించిన నవీన్ కుమార్ మందమర్రి ఏరియాను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు కేకే వన్ ఓల్డ్ సి.హెచ్.పి.సైడింగ్ ఆర్కేపి సి.హెచ్.పికి సంబంధించిన పనుల గురించి వాటి ప్లాన్లను గురించి ఏరియా అధికారులతో విపులంగా చర్చించారు. ఈ పనులకు సంబంధించిన పలు సూచనలు, సలహాలను అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిసారి ఏరియాకి వచ్చిన జీయం.సి.హెచ్.పి కార్పొరేట్ నవీన్ కుమార్‌ని మందమర్రి ఏరియా జీయం ఏ.మనోహర్ ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు.

## సింటార్స్ కార్యాలయాన్ని సందర్శించిన ఏరియా జీయం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా మందమర్రిలోని సింటార్స్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా వారికి బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ ఏ.జి.యం కె.హెచ్.ఎన్ గుప్తా సింటార్స్ ఎస్.ఓ.ఎం విజయ్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆ తరువాత జనరల్ మేనేజర్ కార్యాలయం పనితీరును, విధి విధానాలను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



గోదావరిఖనిలో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26,27లలో జరగబోయే సమావేశాల్లో భవిష్యత్త కార్యచరణ ప్రణాళికను రూపొందించిన మన హక్కులను సింగరేణి సంస్థ పరిరక్షణ కొరకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పికొట్టాలని, కార్మిక క్షేత్రం అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, సూరమళ్ళ వినయ్, ఇప్ప కాయల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు మొండి చెయ్యి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీఆర్ఎస్ పార్టీ బీసీలకు మొండి చెయ్యి చూపించిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద అంతరాష్ట్ర రహదారిపై బీసీ నాయకులతో కలిసి నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీఆర్ఎస్ పార్టీ బీసీలకు కేవలం 23 సీట్లను కేటాయించడంపై అసహనం వ్యక్తం చేశ్రారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం 10శాతం ఉన్న రెడ్డి రావులకి అగ్రవర్ణాలకు 60 సీట్లు, 60శాతం ఉన్న బీసీలకు కేవలం 23 సీట్లు కేటాయించడం బీసీలపై కపట ప్రేమ చూపించడం కదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన అభ్యర్థుల జాబితాను వెనక్కి తీసుకుని 70 సీట్లను బీసీలకి కేటాయిస్తూ నూతన జాబితా విడుదల చేయాలని లేదంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ సమాజం తగిన బుద్ధి చెప్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్, రైతు సంఘం



జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతి, బీసి యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మారుతి, బీసి యుజన సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి సుప్రజ, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి శ్రాంత్, ప్రధాన కార్యదర్శి ఆకాష్, బీసి సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్‌నాయక్‌కు టికెట్ ఎలా వస్తుందని

## ... టీపీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్

జైనూర్, ప్రభాతవార్త :

జైనూర్ మండలంలోని పీసీసీ కాంగ్రెస్ పార్టీలో మొన్న చేరిన రిటైర్డ్ ఆర్టీవో అజ్మీర శ్యామ్‌నాయక్ ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్ నాకే వస్తున్నట్లు మాట్లాడడం తగదని టీపీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్ అన్నారు. ఆయన గురువారం నాయకులతో కలిసి జైలు వారపు సంతలో ప్రచారం చేశారు. దుకాణాలకు వెళ్లి వ్యాపారులతో కలిసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. అనంతరం గణేష్ రాథోడ్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పార్టీలో చేరిన అజ్మీర శ్యామ్‌నాయక్ ఆసిఫాబద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్టు వస్తుందని ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు.ముందు నుండే కాంగ్రెస్ పార్టీ టికెట్ కొరకు ముగ్గురు పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆ ముగ్గురిలో ఎవరికి వచ్చిన గెలుపు కోసం కృషిచేస్తానని శ్యామ్ నాయక్ ఎలా టికెట్ వచ్చినట్లు మాట్లాడడం పై గణేష్ రాథోడ్ తప్పుబట్టారు. శ్యామ్ నాయక్ ఆర్టీవోగా ఉన్నప్పుడు వాహనదారులకు ఇబ్బందులు పెట్టారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇంద్రవెల్లిలో దళిత దండోరా యాత్ర నుడి గణేష్ రాథోడ్ చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు. ఒకవేళ శ్యామ్ నాయక్‌కు వస్తే



సహకరించేది లేదని కరాఖండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాబు పఠాన్ ఆసిఫాబాద్ మండల ప్రెసిడెంట్ గడల సత్యనారాయణ, నిజం అహ్మద్ నార్నూర్ నాయకులు మొహమ్మద్, ఇషబ్, గోవింద్‌రావు, సత్తార్, సిర్పూర్ నాయకులు హమీద్‌ఖాన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికి పౌష్టికాహారం అందేలా చూడాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



అంగన్‌వాడీ ద్వారా ప్రతీ ఒక్కరికి పౌష్టికాహారం అందేలా చూడాలని ఎంపిపి మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని పర్సు నంబాల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, గర్భిణి స్త్రీలకు, చిన్నారుకలు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎక్కడైనా అంన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేనట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అనంతరం గ్రామంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిచ తలపెట్టిన పీరీల షెడ్డుకు భూమిపూజ చేశ్రారు.

### పశు వైద్య శిబిరం

మండలంలోని పర్సు నంబాల, రౌటసంకెపల్లి, బొందగూడ ప్రాంతాల్లో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఎంపీపీ మల్లికార్జున్ గురువారం ప్రారంభించారు. పశువులకు అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సకాలంలో వేయించారని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విమల కిష్టయ్య , వైద్యాధికారి మురళీ కృష్ణ నాయకులు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఝరి(బి) గ్రామంలో అన్నబావుసాఠే జయంతి

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామంలో అన్నబావుసాఠే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సాగర్‌బాయి రాజన్న పాల్గొని అన్నబావు సాటే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నబావుసాటే తాలూకా కమిటి అధ్యక్షులు ఉత్తం బాలేరావు, గ్రామసర్పంచ్ మేకల రమా, కాశీనాథ్‌తో కలిసి జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ సాగరబాయి రాజన్న, ఉత్తంబాలేరావు మాట్లాడుతూ అన్నబావు సాటే బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడారని అన్నారు. కారఇ్మకులు, కర్షకుల కోసం అనేక రచనలు చేశారని అన్నారు. తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. ప్రతీ ఒక్కరు వారి అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాంద్‌పాషా, కోఆప్షన్ మెంబర్ గోవిందరావు పటేల్, సర్పంచ్‌లు బాలాజీ, రోహిదాస్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు పెంటవార్ దశరథ్, గాడేకర్ రమేష్, ఎఎంసి డైరెక్టర్ చిలింకర్ గంగాధర్, మేకల దేవదాస్, పిఎసిఎస్ కుంటాల డైరెక్టర్ లింబకె గజ్జారాం, మాజీ సర్పంచ్ బాబన్న, జంగిల్వాడ్ రాందాస్, గంగన్న, నాగన్న, ఆనందిత ఫౌండేషన్ చైర్మెన్ వాడేకర్ లక్ష్మణ్, పూజారి లక్ష్మణ్, సంజీవ్, సినిమా డైరెక్టర్ శంకర్, మంత్రి ఆనంద్‌రావు, రిటైర్ ఆర్మీ అమృత్, అనిల్, గోడపూర్ గణపతి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటి అధ్యక్షులు గైక్వాడ్ అవినాష్, గ్రామ ఉపాధ్యక్షులు గైక్వాడ్ కేశవ్, గ్రామంలోని మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# వానాకాలం పంటలు ఆన్‌లైన్‌లో నమోదు

బెజ్జూర్, ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని కుకుడ శివారులో వానాకాలంలో రైతులు సాగు చేస్తున్న పంటలను గురువారం ఏఈఓ మారుతి క్షేత్ర స్థాయిలో తిరుగుతూ ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా రైతులకు పంటల సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పంట నమోదు చేసుకోవడం ద్వారా పంటను మార్కెట్‌లో అమ్ముకోవడం సులభమవుతుందని ఆయన అన్నారు. పత్తి పంటలో మోతాదుకు రసాయన ఎరువులు వాడకూడదని కలుపు నివారణ సరైన సమయంలో చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ కమీషనర్ రాహుల్ బొజ్జకు వినతి

వాంకిడి, ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని జెత్వస్ బుద్ధ విహార్ నిర్మాణం కొరకు 50లక్షలు, అలాగే ఖమాన, సరండి, కనర్‌గాం గ్రామాల్లో 7.50లక్షలతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటి భవనాల మంజూరు కొరకు ఎమ్మెల్యే సక్కుతో కలిసి ఎస్సి కార్పొరేషన్ కమీషనర్ రాహుల్ బొజ్జను కోరడం జరిగింది. స్పందించిన కమీషనర్ వెంటనే మంజూరు అయ్యేలా ప్రతిపానదలు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు దీపక్ ముండే, స్థానిక ఎంపిటిసి ఉప్రే పితాంబర్, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గే శ్యామ్‌రావు, విజయ్‌కుమార్, ప్రతాప్, మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల పోస్టర్లు విడుదల

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్ (గుట్ట)పై హజ్రత్ హాజీ మలంగ్ దుల్హా చిల్ల షరీఫ్ సందల్, ఉర్సు సంబరాలు, ఖవ్వాలి కార్యక్రమ పోస్టర్లను కమిటి సభ్యులు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన సందల్, 2వ తేదీన ఉర్సు సంబరాలు ప్రతీ సంవత్సరం లాగానే నిర్వహిస్తామని వారు తెలిపారు. అదే రోజు రాత్రి 9 గంటల నుండి దర్గా వద్ద ఖవ్వాలి కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు షేక్ సలీం,ముఖ్య సలమాదారుడు సయ్యద్ జాకీర్, కమిటి సభ్యులు ఖయ్యూం, ఆకాశ సోను, మహబూబ్, అబ్దుల్ గని, మతీన్, సల్మాన్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కి బహుమానంగా అందిద్దాం

**-బంగారు ఖానాపూర్ చేస్తానని ప్రమాణం**
**-బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుక్యా జాన్సన్ నాయక్**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కి బహుమానంగా అందించాలని కార్యకర్తలంతా కలిసి పని చేయాలని ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్‌లో ప్రజాప్రతినిధ/లు, మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. నియోజక వర్గంఒల బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు బహుమానంగా అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, స్థానిక సర్పంచ్ కోరెంగ గాంధారి సుంకట్రావ్, పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అంజద్, ఎంపీటీసీలు కోవ రాజేశ్వర్, ఆశబాయి, బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ షేక్ సూఫీయాన్, నాయకులు పి. సాయినాథ్, డి. మారుతి, సర్కాలే శివాజీ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ

**-బీఆర్ఎస్ పార్టీలో లోకల్ అభ్యర్థులను కాదని అమెరికా అబ్బాయికి టికెట్**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వా సంక్షేమ పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని మహారాష్ట్ర ఎమ్మెల్యే తుషార రాథోడ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ జెండా ఎగురవేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని ఏర్పాటుచేసిన ఖానాపూర్ అసెంబ్లీ ప్రవాష్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఈ రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయక పోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో అమలు కానీ పథకాలను ప్రచారం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, ఖానాపూర్ నియోజక వర్గ కన్వీనర్ పడాల శేఖర్, జడ్పీటీసీలు అర్క పుష్పాలత, కుమ్ర చంద్రకళ, రఘురాం, పెంబి జడ్పీటీసీ జనుబాయి, ఎంపీపీ అమృత రావ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సిడాం భీంవ్‌రావు, మండల అధ్యక్షులు రజలింగు, రాజ్యవర్ధన్, దిలీప్‌మోరే, మరపరాజు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతంతో గ్రామస్తుల పూజలు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
చంద్రయాన్-3 సక్సెస్ కావడంతో దేశ వ్యాప్తంగా ఇస్రోశాస్త్రవేతలకు అభినందనలు అభినందనలు వెల్లువెత్తాయి. అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వల్ల ప్రత్యేక పూజలు గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, పద్మాకర్‌రెడ్డి, కళ్యాణం పంతులు , సాయిబాబా దీక్ష చేపట్టిన భక్తులు, గ్రామస్తులు ఉన్నారు.

## వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ప్రపంచ దేశాల సైతం భారతదేశ వైపు చూసిన రోజు భారతదేశ ప్రజలు విజయం అందించిన ఇస్రో చేపట్టిన చంద్రయం -3బుధవారం సాయంత్రం చంద్రుడుపై భారత దేశ గౌరవాన్ని నిలిపిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేసి చంద్రయన్-3 శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్‌లలోని రాంపూర్ గ్రామంలో గల కాన్వెంట్ పాఠశాలలో విద్యార్థులు వినూత్నంగా చంద్రయాన్-3కి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు చంద్రయాన్-3 అని పాఠశాల ప్రాంగణంలో వాళ్ల కూర్చుని చంద్రయాంత్రి పేరు అందరిని ఆకట్టుకునే విధంగా ఉంది.




## వినతిపత్రాన్ని అందించిన అటవీ సిబ్బంది



**కడెం, ప్రభాతవార్త :**
బేస్‌క్యాంప్, అనిమల్ ట్రార్ చెక్‌పోస్టుల వద్ద పనిచేస్తున్న అటవీ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఫారెస్ట్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయ్స్ అసోసియేషన్ టైగర్‌జోన్ జిల్లా అధ్యక్షులు నారపాక స్వామి కోరారు. గురువారం ఫారెస్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడెం మండలంలోని ఉడుంపూర్ అటవీ పరిధికి చెందిన అటవీ సిబ్బంది జిల్లా కేంద్రంలోని బాసర అటవీ జోన్ కార్యాలయంలో సీసీఎఫ్ శర్వానన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 15 ఏళ్లుగా అటవీలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న అటవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అటవీ సిబ్బంది వేతనాలు పెంచాలని, రెగ్యులర్ చేయాలని వేతనాలు ఏజెన్సీ ద్వారా కాకుండా నేరుగా ప్రభుత్వమే అందజేయాలని కోరారు. చాలీ చాలని జీతాలతో కుటుంబాలను వెళ్లదీయడం చాలా ఇబ్బందిగా మారిందన్నారు. వంఎటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ టైగర్ జోన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవత్ ఉపేంధర్, ఉపాధ్యక్షులు సంజీవ్, అటవీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన భూక్య జాన్సన్ నాయక్



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఉట్నూర్ మండల కేంద్రంలో ఖానాపూర్ నియోజక వర్గ ఎంఎల్‌ఏ అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ నివాసంలో ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ టికెట్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సీ దండేవిఠల్, ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ సలీమ్, పార్టీ మండల అధ్యక్షులు కందుకూరి రమేశ్, కో ఆప్షన్ సభ్యులు రసీద్, దావుల రమేశ్, మర్సకోల తిరుపతి, ధరణి రాజేశ్ పాల్గొన్నారు.

## షేక్ ముహమ్మద్ మాబ్దూం అలీకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్‌కు చెందిన షేక్ ముహమ్మద్ ముజమ్మిల్ చదువుల్లో రాణించి శాస్త్రవేత్తగా ఇస్రోలో పని చేస్తున్నారు. ఆయన చంద్రయాన్-3 శాస్త్రవేత్తల క్రూ టీమ్‌లో ఉన్నారు. చంద్రయాన్-3 విజయవంతం కావడంతో గురువారం షేక్ ముహమ్మద్ ముజమ్మిల్ తండ్రి లక్కారంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయునిడిగా విధులు నిర్వర్తించే షేక్ ముహమ్మద్ మాబ్దూం అలీకి మండల ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతమైన శుభ సందర్భంగా శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ రషీద్. బీఆర్ఎస్ ఉట్నూర్ మండల అధ్యక్షులు కందుకూరి రమేశ్, సింగరే భారత్, ఎంపీఓ మహేశ్, కటం రమేశ్, పాండురంగ్, నందకుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
చంద్రుని గగనతలంపై భారతీయ జాతీయ పతాకం రెపరెపలాడిన సందర్భంగా ఇస్రో సాధించిన అతిపెద్ద విజయంగా భారతదేశానికి మైలు రాయిలా, ప్రపంచ దేశాలను అబ్బురపరిచేలా జరిగిన చంద్రయాన్-3 ల్యాండింగ్ విజయోత్సవ సంబరాలను ఆదిలాబాద్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మహారాష్ట్ర అర్ణి ఎమ్మెల్యే సందీప్‌దుర్వే పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు లాలామున్న, ఆధినాథ్, మయూర్, చంద్ర విజయ్, సుహాసినిరెడ్డి, వేదవ్యాస్, జోగురవి, ఆకుల ప్రవీణ్, సంతోష్, రాజేశ్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ఘన స్వాగతం

**పట్టణంలో భారీ బైక్‌ర్యాలీ**

**సిర్పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపుఖాయం**

**మరోసారి టికెట్ కేటాయించి సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు**

**సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**



**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే కోనేరు కోనప్పకి ముఖ్యమంత్రి కేసిఆర్ సిర్పూర్ ఎమ్మెల్యేగా అభ్యర్తిగా మరోసారి టికెట్ కేటాయించిన తర్వాత మొదటి సారిగా గురువారం తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌కు కాగజ్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా రైల్వే స్టేషన్‌లో ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు పూలమాలలు, శాలువాతో నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రైల్వే స్టేషన్ నుండి కాగజ్‌నగర్ పట్టణ ప్రధాన రహదారుల గుండా ఎమ్మెల్యే నివాసం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కోనేరు అభిమానులు పెద్ద ఎత్తున సిర్పూర్ టైగర్ కోనప్ప కోనప్పన్న జిందాబద్, జైకేసిఆర్, జైకేటిఆర్ అనే నినాదాలతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పట్టణంలోని ప్రధాన కూడళ్లలో గల డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసిఆర్ నన్ను నమ్మి సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి టికెట్ కేటాయించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు కేసిఆర్ కృషి వల్ల తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని సిర్పూర్ నియోజకవర్గంలో ఎంత మంది పోటీ చేసిన ఏ పార్టీ నుండి పోటీ చేసిన, ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు, ఎత్తుగడలు వేసిన సిర్పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖామని, సిర్పూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని, వారికి ఎళ్లప్పుడు రుణపడి ఉంటానని, వారి సాదక బాదకాలలో పాలు పంచుకుంటానని, సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులు ఇచ్చిన మాట ప్రకారం వారికి వచ్చే డబ్బులను ఇప్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోకజవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, అభిమానులు, పాల్గొన్నారు.

## ఆశాలకు ఫిక్స్‌డు వేతనం 18వేలు ఇవ్వాలి

- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా



**ప్రభాతవార్త- హన్మకొండ:**
తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం రోజున ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ ఆశల సమస్యల పరిష్కారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పారితోషకం పేరుతో ఆశాలను శ్రమదోపిడికి గురిచేస్తూ కనీస వేతనం ఇవ్వడం లేదని అన్నారు. ఆశాలకు ఉద్యోగ భద్రత లేదని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి 18వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాణి, రమ, ఏలీషా, డి.సుమలత, లీల, ఈశోభ, సంధ్య, సునంద, కే.పద్మ, సుకన్య, యాకుబీ, నవమణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా ఆశావహుడు దేవేందర్ రెడ్డి



**పరకాల,ఆగస్టు 24, ప్రభాతవార్త**
పరకాల సెగ్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఖరారు చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి ఆయన హైదరాబాద్ తరలి వెళ్లారు.గాంధీభవన్‌లో ఇన్చార్జికి తన దరఖాస్తును అందజేశారు.అనంతరం టిపిసిసి అధ్యక్షుడు దేవంత్ రెడ్డిని కలిసి తన వినతిని వివరించారు.ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు థాక్రేను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభపై సమీక్ష

**ప్రభాతవార్త- హన్మకొండ:**
ఈ నెల 26న చేవెళ్లలో నిర్వహించే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభపై శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 26వ తేదిన తెలంగాణ ప్రదేష్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. క్లరేషన్ బహిరంగ సభ విజయవంతంపై సమీక్ష కార్యక్రమాన్ని ముఖ్య నాయకులతో నిర్వహించారు.

## సీతారామస్వామి ప్రచార రథాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త**
పాలకుర్తి మండలంలోని వల్మీడీ గ్రామంలో సుమారు 100 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన వల్మిడి శ్రీ సీతారామస్వామి వారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శ్రీసీతారామచంద్రస్వామి ప్రచారరథాన్ని గురువారం మండలంలోని మైలారం గ్రామంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ ప్రారంభించారు. ప్రచార రథంతో గ్రామములో ఇంటి ఇంటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించి, ఆలయ ప్రారంభానికి భారీ ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, మార్గం సారంగం, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, పిఏసిఎస్ డైరెక్టర్ గబ్బెట లక్ష్మియాకయ్య, గ్రామ ఇంచార్జి కుందూరు యాదగిరిరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకన్న, పరుపాటి రవీందర్‌రెడ్డి, బీమ్‌రెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, గూడెల్లి వెంకటయ్య, గబ్బెట కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలారాజ్, బాద సుధాకర్, పార్టీ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, సీఎలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరి, పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



**రాయపర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త**
మండలంలోని కేశవపురం గ్రామంలో వరి, పత్తి పంటలకు గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఉషదయాల్ పరిశీలించారు. ఎన్ఎఫ్ ఎస్ఎం కన్సల్టెంట్ పి.సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి వీ.హిమబిందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వారిలో పంటలో జింకులోప నివారణకు లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున జింకు సల్ఫేట్ కలిపి 5 రోజుల తేడాతో రెండు సార్తు పిచికారి చేయాలని అన్నారు. లింగాకర్షక బుట్టలను ఎకరాకు నాలుగు నుండి 8 శాతం చొప్పున సామూహికంగా పెట్టుకొని గులాబి రంగు పురుగు ఉధృతిని తెలుసుకొని అరికట్టాలనీ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ పి.సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి వి.హిమబందు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల కాంగ్రెస్‌పార్టీ టికెట్‌కోసం కేయూ పార్ట్‌టైం అధ్యాపకులు సోల్తికిరణ్ దరఖాస్తు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :**
రానున్న శాసనసభ ఎన్నికలలో పరకాల నియోజకవర్గ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి కేయూ పార్ట్‌టైం అధ్యాపకులు సోల్తి కిరన్‌కుమార్ గౌడ్ దరఖాస్తు చేశారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ల్యాండ్ పులింగ్, రైతు జేఏసీ కన్వీనర్‌గా పనిచేస్తున్నటువంటి కిరణ్‌గౌడ్ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికారులకు తన పరకాల శాసనసభ అభ్యర్థి దరఖాస్తు పత్రాలను అందచేశారు. తన అభ్యర్థిత్వం కోసం రాష్ట్ర పార్టీ పెద్దలు, పరకాల నియోజకవర్గ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు వివిధ విద్యార్థిసంఘాల నాయకులు, ప్రజాసంఘాలు, కులసంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాల నాయకులు అందరు సహకరించాలని కోరారు.

## బోటనీ బీఓఎస్‌గా ఆచార్య మహమ్మద్ ముస్తఫా బాధ్యతల స్వీకరణ



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :**
కేయూ బోటనీ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య మహమ్మద్ ముస్తఫా గురు వారం ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ బి.లలిత˘కుమారి నుంచి బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య మహమ్మద్ ముస్తఫాను అభినందించారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 13మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :**
కాకతీయ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య పరీక్షలలో గురువారం 13మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఎల్బీ కాలెజీ పరీక్షా కేంద్రంలో ఆరుగురు, సీకెఎం కాలెజీ పరీక్షాకేంద్రంలో ఇద్దరు, ఏఎస్ఎం కాలెజీలో ఐదుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చరనయలు ఉంటాని వారు తెలిపారు.

## నేడు ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ ఆర్మీ అడ్మిషన్స్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :**
హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన బీఏ బీకాం, బీఎస్సీ విద్యార్థులు ఎన్‌సీసీ, ఆర్మీ విభాగంలో చేరుటకు ఈనెల 25న శుక్రవారం కళాశాలలో 9గంటలకు అడ్మిషన్లు ప్రారంభమవుతుందని, విద్యార్థులు తమ అడ్మిషన్, సర్టిఫికెట్ , ఆధార్‌కార్డు వెంట తీసుకుని రావాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, ఎన్‌సీసీ ఆర్మీ వింగ్ లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జాతీయ మానవ హక్కు కమిటీ మండల కమటీ ఎన్నిక

**దుగ్గొండి, ఆగస్టు 24, ప్రభతవార్త**
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) రాష్ట్ర అధ్యక్షులు డా.మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు సౌరవ్ జితేందర్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు నెహ్రూనాయక్ అధ్యఓతన దుగ్గొండి మండల కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ మానవ హక్కు కమిటీ రాష్ట్ర ఈసీ మెంబర్ గోరపూడి భాస్కర్, గౌరవ అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బాలినె లక్ష్మి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, ప్రధాన కార్యర్శి గుణదల మురళీమోహన్ మాజరై నూతన దుగ్గొండి మండల కమిటిని ప్రకటించారు.

# వరద తాకిడికి గురై నిరాశ్రయులైన వారికి చేయూత

## -లయన్ క్లబ్ ద్వారా 75 కుటుంబాలకు సహాయం లయన్ హనుమండ్ల రాజిరెడ్డి



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

గురువారం రోజున లయన్స్ క్లబ్ ఇంటర్నేషల్ ఫౌండేషన్(ఎల్‌సిఐఎఫ్) సమకారంతో డిస్ట్రిక్ 320జి గవర్నర్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి అధ్యక్షతన లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో గత నెలలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా అధిక వర్షాలు కురిసి గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు వరద తాకిడికి గురై నిరాశ్రయులైన వివిధ కాలనీలకు చెందిన 75 కుటుంబాల వారికి ఒక్కో కుంభానికి 25 కిలోల బియ్యము, నిత్యావసర సరుకుల కిట్టు రెండు బ్లాంకెట్స్ ని అందజేసి సహృదయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన లయన్స్ క్లబ్ జిల్లాలో ఎన్నో సేశా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారికి తోడ్పాటును అందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి, ఇమీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ నారాయణరెడ్డి, ఫస్ట్ వాయిస్ డిస్ట్రిక్ గవర్నర్ సింహరాశి కోదండరాం, డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ ఎం. వెంకట రమాణారెడ్డి, జీఎస్టీ కోఆర్డినేటర్ వేలేటి శ్రీనివాస రావు, రీజన్‌ఛైర్ పర్సన్ లైన్ డాక్టర్ సుగుణాకర్ రెడ్డి, జోన్ ఛైర్‌పర్సన్ దేగ బాబు, చక్రధర్ రావు, మైక్రో క్యాబినెట్ మెంబర్, లయన్‌స క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి వెంకటేశ్వరరావు రీజన్ సెక్రటరీ సత్యపాల్ రెడ్డి, సీనియర్ లయన్ మెంబర్స్ లయన్ మధుసూదన్ రెడ్డి, ఎం.రామాం జనేయులు, వి. వినయ్ కుమార్, ఇరుకుల ఆనంద్, గుండా శ్రీనివాస్, కొత్త సురేందర్, చంద్రమోహన్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# పాత తహసిల్దార్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఏర్పాటు

## - గాంధీపార్క్, బంగల్‌పేట్ చెరువు, డంపింగ్‌యార్డులను సందర్శించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలోని పాత అర్బన్ తహసిల్దార్ ఆఫీస్, గాంధీ పార్కు, బంగల్‌పేట్ చెరువు, డంపింగ్ యార్డులను గురు వారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సంద ర్శించారు. ఈ సందర్భంగా పాత అర్బన్ తహసిల్దార్ కార్యాలయాన్ని కూల్చివేసి ఆ ప్రాంతంలో ఇంటి గ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపడు తున్నందున తొందరలో ఆ ప్రాంతాన్ని చదును చేసి పనులను ప్రారంబి ౦చాలని అది ౯కారులను ఆదేశించారు. తదుపరి గాంధీపార్కు సందర్శించి డిఎం ఎఫ్‌టి కింద మున్సిపాలిటికి 25 లక్షలు మంజూరు చేయబడి నయని, పార్కులో వాకింగ్ ట్రాక్ పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని అన్నారు. బంగ ల్‌పేట్ చెరు వును సంద ర్శించి పార్కింగ్ ఏరియాను ఏర్పాటు చేసి బోటింగ్ ఏర్పా టుకు





తగిన చర్యలు తీసు కోవాలని అన్నారు. బంగల్‌పేట్ లోని డంపింగ్ యార్డును సందర్శించి సీసీఈ ద్వారా ఏర్పాటుచేయబడిన ప్లాస్టిక్ మిషన్లకు వారం రోజుల్లోగా ఎలక్ట్రిషన్ చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు

# బెల్లంపల్లిలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి నియోకవర్గంలోని గిరిజన విద్యార్తుల కోసం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలని నియోజకవర్గంలోని గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు గురువారం రోజున సాయంత్రం బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు విన్నవించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు వచ్చిన తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని గిరిజన విద్యార్థుల అధికంగా ఉన్న బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గంలో 30వేల గిరిజన జనాభా, 4వేల మంది పేద గిరిజన విద్యార్థులు ఉన్నారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల సెక్రటరీ నవీన్ నికోలస్‌తో ఫోన్‌లో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇందుకు స్పందించిన సెక్రటరీ బెల్లంపల్లిలో పాఠశాల ఏర్పాటయ్యేలా చూస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# 18సంవత్సరాలు నిండిన వారి నుండి కొత్త ఓటరు నమోదు దరఖాస్తు తీసుకోవాలి

## -తహసీల్దార్ వనజా రెడ్డి

జన్నారం, ప్రభాతవార్త



18సంవత్సరాలు నిండిన వారి నుండి కొత్త ఓటరు నమోదు దర ఖాస్తులు తీసుకోవాలని మండల తహసిల్దార్ వనజా రెడ్డి అన్నారు. గురువారం రోజున మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎలక్షన్‌లో భాగంగా మండలంలో ఉన్న 54 పోలీంగ్ బూత్ సంబంధించిన బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26,27 తేదీలలో ఈ రెండు రోజులలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉన్నందున బూత్ అధికారులు మీ మీ పోలీంగ్ కేంద్రాలలో ఉండాలి అని అక్టోబర్ 01.2023 నాటికి 18సంవత్సరాలు నిండిన వారి నుండి కొత్త ఓటరు నమోదు దరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. అలాగే పోలీంగ్ కేంద్రాలలో ఓటరు జాబితాను అతికించడం జరిగింది. కావున ప్రతి పౌరుడు తమ ఓటు ఎక్కడ ఉందో చూసుకోవాని తెలియజేశారు. తదనంతరం మండంలో ఎలక్షన్ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు తహసిల్దార్ వనజా రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ రామ్మోహన్ ఆర్ఐలు భాను చందర్, గంగ రాజు బూత్ స్థాయి అధికారులు పాల్గొ న్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఒక్క అవకాశం ఇవ్వడం

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్త సమా వేశానికి మహారాష్ట్రలోని చిమూరు ఎమ్మెల్యే బంటి భావు భాంగ్డియా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీకి చెందిన ప్రభుత్వం ఉంటే సమన్యాయం సాధించి అభివృద్ధికి ఆస్కారం ఉం టుందని అన్నారు. అనంతరం బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు దింద బ్రిడ్జికి మొదటి క్లియరెన్స్ రావడంతో పటాకలు కొట్టి సంబరాలు చేశారని రెండవ సారి క్లీయరెన్స్ రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్టు అధికారులకు ఐదు కోట్ల 50 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని బ్రిడ్జి నిర్మాణం ఖర్చు మూడు కోట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, మండల అధ్యక్షులు రామగోని తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ తాళ్ల రామయ్య, పురుషోత్తం చారి, సర్పంచ్ చదరి నానయ్య, మాజీ జడ్పిటిసి ఎల్ములే మల్లయ్య, గణేష్, రప్తన్, అరుణ్ లోయ, శ్రీమన్నారాయణ, చాప్లె సత్తయ్య, ధోని బాపు, అజ్మీరా బలరాం నాయక్, రమేష్, బొమ్మ రమేష్, కారు, పవన్ పురోహిత్, తది తరులు పాల్గొన్నారు.

# 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



18ఏండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తాంసి తహసీల్దార్ లక్ష్మీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీలతో పాటు సెప్టెంబర్ 2,3 తేదీలలో ఓటు నమోదు కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బీఎల్‌ఓలు తమ తమ పోలింగ్ స్టేషన్ పరిధిలో అర్హులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ మోహన్, సూపర్‌వైజర్ అజీమ్ సాయిరాం, జూనియర్ అసిస్టెంట్‌లు నరేందర్, రవీందర్‌లు ఉన్నారు.

# కష్టాల్లో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండా

## -ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్‌టౌన్,ప్రభాతవార్త:



ఎంతో మది సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలిచిందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన కుమ్మరి లావణ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 2,15,000లు చెక్కును గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అందజేశారు. గతంలో కూడా వారికి 60వేల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మెట్టే కిరణ్‌కుమార్, కన్వీనర్ వెంకటేష్, ఎంపీటీసీ చంటి, రైతుబంధు అధ్యక్షులు జీవన్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగాధర్, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు ప్రకాష్, వెంకట్‌రెడ్డి, నారాయణ, పల్లవిలు ఉన్నారు.

# చంద్రయాన్-3 గురించి విద్యార్థులకు వివరించిన సైన్స్‌టీచర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జూలై 14న శ్రీహరికోటలో నుంచి చంద్రుడిపై పంపిన నాటి నుంచి ఈనెల 23 సాయంత్రం 6గంటల నాలుగు నిమిషాల వరకు జరిగిన ప్రక్రియను కళ్లకు కట్టినట్లు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు బోధనోపకరణాల మాధ్యమంతో ఖోడద్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్‌గా పని చేస్తున్న డి. సురేఖ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చంద్రయాన్-3 ప్రయోగాన్ని విజయవంతంగా వివరించారు. 15 నిమిషాల పాటు టీచర్ వివరించిన తీరు పట్ల విద్యార్థులు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కృష్ణకుమారి మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తల కృషి అభినందనీయమని చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించి భారత దేశ కీర్తి పతాకాన్ని చంద్ర మండలంపై ఎగరవేశారని దీనిని యావత్ 140 కోట్ల భారతీయులు గర్విస్తున్నారన్నారు. ఈసందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తల కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వెంకన్న, లక్ష్మి, సుకుమార్‌పేట్‌కులే, వాసుదేవ్, ఎస్. సురేఖ, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.